# విద్యా వైద్యంపై శ్రద్ధ వహించాలి..!

## సర్వప్రాణి రక్షణతోనే మానవ మనుగడ:శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,డిసెంబర్15,ప్రభాతవార్త** : సమాజంలో విద్యా, వైద్యం రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సర్వప్రాణి సంరక్షణకు కృషి చేసినప్పుడే మానవ మనుగడ ప్రశాంతంగా కొనసాగుతుందని చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పంచవటి దవాఖానలో రోగులతో మాట్లాడారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. సర్వప్రాణి రక్షణే మానవ సేవగా భావించాలన్నారు. పంచవటి విద్యాసంస్థలు, పంచవటి దవాఖానలు సమాజ సేవకు కృషి చేయడాన్ని అభినందించారు. ప్రకృతి సమతుల్యం మానవుడితోనే సాధ్యపడుతుందన్నారు. కానీ ప్రస్తుతం మానవడు చెట్లను నరకడం, జంతువులు భక్షించడం, నీటి కలుషితానికి కూడా మానవుడే కారణమవుతున్నాడని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో స్కానింగ్ వివిధ పరికరాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో మహిళా వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షురాలు అనితారెడ్డి, వైద్యులు తూము శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనికేత్ రెడ్డి పాల్గొన్నారు.



వైద్య పరికరాలను పరిశీలిస్తున్న చిన జీయర్ స్వామి

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# జోగులాంబ ఆలయానికి అంతర్జాతీయ అవార్డు

### బెంగుళూరులో జోగులాంబ ఆలయానికి హిందుస్థాన్ గగన్ గౌరవ్ అంతర్జాతీయ అవార్డు2022ను అందజేసిన కర్ణాటక వైద్యశాఖ మంత్రి సుధాకర్

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల),డిసెంబరు 15 ప్రభాతవార్త** : అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి ఆలయానికి అంతర్జాతీయ స్థాయిలో అవార్డు దక్కింది. ఈ మేరకు గురువారం జోగులాంబ దేవస్థానం నుండి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ పురెందర్‌కుమార్, ఆలయ ముఖ్య అర్చకుడు ఆనంద్‌శర్మ, వేదపండితులు వంకాయల శ్యాంకుమార్ శర్మ ఈ అవార్డును అందుకున్నారు. హిందూస్థాన్ గగన్ గౌరవ్ జ్యోతిర్లింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెంగుళూరులో శక్తిపీఠ సమాగం నిర్వహించారు. కాగా సంస్థ కార్యవర్గం సాంస్కృతిక రంగంలో సమాజానికి విశేష సేవలందిస్తున్న శక్తి పీఠాలను ప్రధానం చేశారు. శ్రీ జోగులాంబ ఆలయాన్ని ప్రతిష్టాత్మక హిందూస్తాన్ గగన్ గౌరవ్ ఇంటర్నేషనల్ అవార్డు 2022 దక్కడంపై తెలంగాణ రాష్ట్రంలోని భక్తులంతా హర్షం వ్యక్తం చేశారు. కోవిడ్ పరిస్థితులలో సైతం తుంగభద్ర పుష్కరాలను విజయవంతం చేస్తూ ఏ ఒక్క భక్తుడు కూడా అనారోగ్య పరంగాగాని ప్రశాంతమైన వాతావరణంలో దర్శనాలకు గాని ఇబ్బంది పడకుండా దేవస్థానం చక్కటి ఏర్పాట్లను నిర్వహించిందని కొనియాడారు. ఇటీవల జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని అనతికాలంలో ప్రపంచ స్థాయిలో ప్రచారం కల్పించడంతో పాటు, వసతి గదులు, చక్కటి ఆధ్యాత్మిక వాతావరణానికి కృషి చేశారని నిర్వాహకులు డా. చిన్నస్వామితో పాటు కర్ణాటక మంత్రి సుధాకర్ కొనియాడారు.



జోగులాంబ ఆలయ సిబ్బంది అవార్డును అందుకుంటున్న దృశ్యం

# ధాన్యం కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాత వార్త:** నాగర్‌కర్నూల్ మండలంలోని నల్లవెల్లిలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోతిలాల్ సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాతలు తీసుకొచ్చిన ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు తేమశాతం లేకుండా చూసుకోవాలన్నారు. రైతులకు 48 గంటల్లో వరి డబ్బులను అందిస్తామ న్నారు.జిల్లా వ్యాప్తంగా 9386 మంది రైతులతో 59వేల 900మెట్రిక్ టన్నుల వరిధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేశామని, రూ.90 కోట్లు జిల్లాకు విడుదలకాగా ఇప్పటివరకు రూ.80కోట్లు రైతులకు అందించామన్నారు.మరో రూ.10కోట్లు నేడే రైతులఖాతాల్లోకి విడుదల చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపుగా 30లక్షల గన్నీబ్యాగులు ఉన్నాయని, గన్నీ బ్యాగుల కొరత లేదన్నారు. ఆయన వెంట డీఎం సివిల్ సప్లై బాలరాజు, ఇతర అధికారులు ఉన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్‌నాయక్

# తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని, రైతుల నుంచి హామాలీ వసూలు చేస్తున్నారని, తరుగు పేరుతో అధిక తూకం వేస్తున్నారని, రైతులకు వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సౌకర్యాలు కలిగించడం లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తడిసిన వడ్లను

-మిగతా2లో..



తడిసిన వడ్లను పరిశీలిస్తున్న నాయకులు

# చెక్‌డ్యామ్‌ల ఏర్పాటుతో ... పుష్కలంగా జలవనరులు..!



వెల్టూరు చెక్ డ్యామును పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి



ఇరిగేషన్ అధికారులను శాలువాతో సన్మానిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి



మంత్రికి శాలువా, బొకేలతో స్వాగతం పలుకుతున్న రైతులు

**చెక్ డ్యాముల ద్వారా జిల్లాలోని కరువును శాశ్వతంగా దూరం చేయడమే లక్ష్యం..**

**పశు సంపద, వృక్ష సంపదను అభివృద్ధి చేయడం..**

**తాండాలకు కృష్ణా జలాలను పైప్‌లైన్ ద్వారా అందించేందుకు కృషి..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** చెక్ డ్యాముల ఏర్పాటు ద్వారా జల వనరులు పుష్కలంగా ఉన్నాయని జిల్లాలో పూర్తి స్థాయిలో వ్యవసాయ సాగు అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం వనపర్తి జిల్లాలోని పడమటి తాండ, చీమనగుంటపల్లి, కర్నె తాండ, సల్కలాపురం, అప్పరెడ్డిపల్లి, వెంకటంపల్లి, చిలుకటోనిపల్లి, వెల్టూరు చెక్ డ్యాములను, బుద్దారం పెద్ద చెరువు రిజర్వాయర్ ను, వీరాంజనేయ లిఫ్ట్ ఇరిగేషన్, గణప సముద్రం పునరుద్దరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి 11 చెక్ డ్యామ్ లు మంజూరు చేయడం జరిగింది. ఇందులో 9చెక్ డ్యాములు పూర్తి చేయడం జరిగిందని, రెండు పూర్తి కావలసి ఉన్నదని ఆయన అన్నారు. భూగర్భ జలమట్టం రికార్డు స్థాయిలో పెరిగిందని, రాష్ట్రంలోనే భూగర్భ జలాల లభ్యతలో వనపర్తి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. కర్నెతాండ లిఫ్ట్ ఇరిగేషన్ రూ.76కోట్లతో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 216 గ్రామాలు, జనావాస ప్రాంతాలు ఉన్నాయని 100 శాతం అన్ని గ్రామాలకు కృష్ణా నీరు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చెక్ డ్యాములు, వాగులు కుంటలు, కాల్వలు, రిజర్వాయర్లు పునరుద్దరించి, పశు సంపద, వృక్ష సంపదను అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన సూచించారు. కాశీంనగర్, అనుబంధ తాండాలకు కృష్ణా జలాలను పైప్‌లైన్ ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాశీంనగర్, రేమొద్దుల, కిష్టాపూర్ గ్రామాలలో రిజర్వాయర్ కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆయన తెలిపారు. చెక్ డ్యాముల ద్వారా జిల్లాలోని కరువును శాశ్వతంగా దూరం చేయడం జరిగిందని, పుష్కలంగా పంటలు సాగు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 98వేల ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగిందని రాష్ట్రంలోనే వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆయన అన్నారు. త్వరలో జిల్లాకు వ్యవసాచ ఆధారిత పరిశ్రమలు, ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. శ్రీరంగాపూర్, కనాయపల్లి, నాగరాల, కంబలాపూర్ ప్రాంతాలలో స్థలాలను పరిశీలించడం జరిగిందని ఆయన వివరించారు. ఏర్పాటు చేసేందుకు 100కు పైగా పారిశ్రామిక వేత్తలు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. బుద్దారం, ఘణపూర్ చెక్ డ్యామ్‌ల పునరుద్దరణకు రూ.47, రూ.45కోట్లతో టెండర్లకు ప్రతిపదనలు పంపడం జరిగిందని అతి త్వరలో వాటిని పూర్తి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గణప సముద్రం చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. వలసలు జిల్లా నుండి రాష్ట్రంలోని వ్యవసాయ ఆదారిత సాగులో అగ్రగామిగా నిలుస్తుందన్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన నీటి పారుదలశాఖ అధికారులకు సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ అడ్వైజర్ విజయ్ ప్రకాష్, ఛీఫ్ ఇంజనీర్ హమీద్‌ఖాన్, రఘునాథ్ రావు, ఈఈ మధుసూదన్ , నీటిపారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**మహబూబ్‌నగర్ బ్యూరో (గద్వాల),డిసెంబరు 15 ప్రభాతవార్త :** భారత్‌మాల జాతీయ రహదారి కోసం భూసేకరణ చేసిన కెటిదొడ్డి, గట్టు, అరగిద్ద, యాపదిన్నె, వెంకటాపురం, నందిన్నె, తప్పెట్ల మొరుసు, అయిజ, జడదొడ్డి, బింగిదొడ్డి, వడ్డేపల్లి, రాజోళి మండలాల్లోని పలు గ్రామాలలో భూ సర్వేకు సంబంధించిన సర్వే పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాలులో భారత్‌మాల జాతీయ రహదారి భూసర్వే పెండింగ్ పనులు, పరిహారం పరంగా ఎవరికి ఎంత ఇవ్వాల్సి ఉందనే విషయాలపై కలెక్టర్ తహసిల్దార్‌లు, సర్వేయర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే రిపోర్టు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కెటిదొడ్డి, తప్పెట్ల మొరుసు, అయిజ, కెటిదొడ్డి, బింగిదొడ్డి,వడ్డేపల్లి, రాజోళి మండలాల్లోని పలు గ్రామాలలో, మండలాల్లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న భారత్‌మాల ప్రాజెక్టు కింద పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి వ్యవసాయానికి వెళ్లే దారిని కూడా ఏర్పాటు చేసి రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ భారత్‌మాల రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. భారత్‌మాల ప్రాజెక్టులో భాగంగా జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కింద ఇంకా చెల్లించాల్సిన పరిహారం డబ్బుల వివరాలను మండలాల వారిగా అడిగి తెలుసుకున్నారు. సర్వేయర్లు త్వరగా సర్వే పనులు పూర్తిచేసి రిపోర్టు ఇవ్వాలని ఆదేశించారు. పొజిషన్ వేరే వారిపై,రికార్డు వేరే వారిపై ఉన్నందున సర్వే రిపోర్టు త్వరగా ఇవ్వలేకపోతున్నామని తెలపగా, ఒకతేదీ ప్రకారం నోటీసులు జారీచేసి సర్వే పనులు పూర్తిచేసి రిపోర్టు ఇవ్వాలని అన్నారు. సమావేశంలో ఏఓ యాదగిరి, ఈఈ ఖాజా, జబేర్ అహ్మద్, రహిముద్దిన్, తహసిల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

# మన ఊరు మనబడి పనులను పక్షంలోగా పూర్తి చేయాలి

## నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



కెజిబివి విద్యార్థులు తయారు చేసిన బొకేలతో కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం



కెజిబివి పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట), డిసెంబరు 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గురువారం మద్దూరు మండలంలో వివిధ పాఠశాలలను పరిశీలించి మన ఊరు మనబడి పనులను పక్షం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. మద్దూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను తిరిగి పరిశీలించి పనులు ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పనులను ప్రారంభించాలని లేనిపక్షాన ఇతరులకు పనులు ఇవ్వాలని ఆదేశించారు. మద్దూరు కంటే ముందు పెరిపాడ్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులతో మమేకమై తెలుగు పద్యాలను వారి ద్వారా చదివి వినిపించుకుని తాత్పర్యాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కెజిబివి పాఠశాలలో విద్యార్థులు స్వహస్తాలతో తయారు చేసిన బొకేలను జిల్లా కలెక్టర్‌కు ఇచ్చి స్వాగతం పలికారు. కెజిబివి పాఠశాల పరిసరాలను పరిశీలించి వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో 6వ తరగతిలో హిందీ క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు హాస్టల్‌లో వసతులపై అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వారికి అందించాల్సిన మెనూ ప్రకారం రోజు వారిగా భోజనాన్ని అందించాలన్నారు. అనంతరం మండలంలోని మన ఊరు మనబడికి ఎంచుకోబడ్డ నాగంపల్లి, పల్లెర్ల,నందిపహాడ్, జాదవరావుపల్లి, దోరేపల్లి, దమ్‌గన్‌పర్ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పర్యవేక్షించి పల్లెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనుల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని ఎస్ఎంసి సభ్యులు సర్పంచ్‌లను ఆదేశించారు. మొదటి విడతలో

-మిగతా2లో..





విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్



వంటగదిని పరిశీలిస్తున్న కలెక్టర్

# జిల్లా నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి..

**భూగర్భ జల లభ్యతలో రాష్ట్రంలో వనపర్తి జిల్లా మొదటి స్థానంలో నిలిచింది..**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** జిల్లాలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయని రాష్ట్రంలోనే వనపర్తి జిల్లా భూగర్భ జల లభ్యతలో మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర వ్యవసాయశాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. ఉరువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా నీటి పారుదల, వ్యవసాయ రంగాల అభివృద్ధిలో చాలా ముందంజలో ఉందని, గత రెండు వానాకాలం సీజన్ లలో వర్షపాతం అధికంగా ఉందని ఆయన అన్నారు. పాలమూరు-రంగారెడ్డి లెఫ్ట్ కెనాల్-2, 3క్రింద 52వేల ఎకరాల ఆయకట్టు సాగు చేస్తున్నట్లు ఆయన సూచించారు. అలంపూర్ నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ఆయన వివరించారు. గోపాల్‌పేట, ఘణపూర్ లలో 37 కీమీ మేర నేటి వనరులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ అడ్వైజర్ విజయ్ ప్రకాష్, చీఫ్ ఇంజనీర్ లు(సీఈ) హామీద్ ఖాన్, రఘునాథ్ రావు, ఎస్ఈటీ సత్యశీల రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మధుసూధన్, అధికారులు, నీటి పారుదల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్ రెడ్డి



సమావేశానికి హాజరైన ఇరిగేషన్ అధికారులు

## మంత్రిని సన్మానించిన మార్కెట్ ఛైర్మెన్ రమేష్ గౌడ్

**వనపర్తి టౌన్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో నూతనంగా ఎన్నికైనటువంటి మార్కెట్ ఛైర్మెన్ రమేష్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలిసి శాలువాతో సన్మానం చేసి బొకే తో కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెట్ ఛైర్మెన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అహర్నిశలు వ్యవసాయ అభివృద్ధికి రైతుల సంక్షేమం కోసం మంత్రి సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్తారని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ మూలం తిరుమల్, ఆవుల రమేష్, డైరెక్టర్లు పరంజ్యోతి, సూర్యవంశం గిరి చీర్ల శ్రీనివాసులు, లతీఫ్, బందారు నంద బాలకృష్ణ, కురుమూర్తి యాదవ్, శరవంద తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులకు ముఖ్యమంత్రి కసీఆర్ లక్ష బైకులు ఇస్తానన్న హామీని అమలు చేయాలి..

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం మదన్**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని గురువారం వనపర్తి జిల్లాలోని ఎఎల్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల అడ్డాలలో కనీస వసతులైన మంచినీరు, మరుగుదొడ్లు, షెడ్లు తదితర కనీస సదుపాయాలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులోని నిధులను తెలంగాణ ప్రభుత్వం రూ.1005కోట్లు నిధులను దారి మళ్లించిందని వెంటనే ఆ నిధులను తిరిగి జమ చేయాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్ లను తక్షణమే పరిష్కరించి బాదితులకు నష్టపరిహారం చెల్లించాలని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆన్ ఇచ్చిన హామీ రూ.1లక్ష బైకులను పంపిణీ చేయాలని వెల్ఫేర్ బోర్డులో అధికారుల అవినీతి, ఫైరవికార్ల అక్రమాలను అరికట్టాలని, ఇండ్లులేని భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సంథలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కొరకు రూ.5లక్షలు మంజూరు చేయాలని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు డి.కురుమయ్య, పట్టణ కార్యదర్శి రాబర్ట్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జి.మన్యం, గొర్ల భాస్కర్, పట్నం రాజు, జి.రవి, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ..

**కాశీపతి గురుస్వామిని సన్మానించిన వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్**

**వనపర్తి టౌన్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలో కాశీపతి గురుస్వామి 18వ పడి 18వ శబరియల యాత్ర సందర్భంగా మహాపడి పూజ నిర్వహించారు. వనపర్తి ముత్తు కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగింది. వందలాది మంది అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు. ఈ పూజలో గణపతి హోమం, గోపూజ అయ్యప్ప అభిషేకం, అష్టోత్తరం పడి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వమించారు. 18 సార్లు మాల వేసుకొని శబరి యాత్ర చేయడం చాలా పుణ్యకార్యమని ఈ సందర్భంగా ముత్తు కృష్ణ గురుస్వామి, శిష్య బృందం వైస్ చైర్మెన్ కాశీపతి గురుస్వామి ని ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో గురుస్వాములు కాగితాల లక్ష్మీనారాయణ వెంకటన్న, కటకం చంద్రుడు పందిమల్ల అశోక్, పోతుల రాము, చెన్నయ్య, కెవిఆర్ మధు, సురేష్, అయ్యప్ప స్వాములు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూమృతి

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని రాయిచేడ్ గ్రామానికి చెందిన గంటా వినోద్ (25) అనే యువకుడు ఈనెల 10న మండలంలోని వెల్టూరు స్టేజీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వైద్యం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలించారు. హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో చురుకైన యువకుడిగా పనిచేస్తూ అకాల మరణం పొందిన విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే,ప్రభుత్వవిప్ గువ్వల బాలరాజు హుటాహుటిన ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. మృతదేహం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. అనంతరం తల్లిదండ్రులను ఓదార్చారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.



**సతీష్ మాదిగ పరామర్శ...** రాయిచేడ్ గ్రామానికి చెందిన గంటా వినోద్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో అచ్చంపేట బిజెపి నాయకుడు సతీష్ మాదిగ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా కార్యదర్శి సైదులు యాదవ్, మండల దళితమోర్చా అధ్యక్షుడు వెంకటేష్,జగదీష్ యాదవ్ ఉన్నారు.

## జిల్లాస్థాయి యోగా ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభం

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట), డిసెంబరు 15 ప్రభాతవార్త :** వ్యాయామ విద్య ఉపా ధ్యాయులకు జిల్లాస్థాయి యోగా ఓరియం టేషన్ కార్యక్రమం ప్రారంబమైంది. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న గవర్నమెంట్ లోకల్ బాడీ కెజిబివి, మోడల్ స్కూల్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ, అ రుణ యోగ స్వచ్ఛంద సంస్థ తరపున జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా ఐదు రోజు ల యోగా ఓరియంటేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లాలోని దాదాపు 70 మంది వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఈయోగా ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొనడం జరి గింది. ఈ కార్యక్రమంలో అరుణ యోగ స్వచ్ఛంద సంస్థ యోగా ట్రైనర్ హర్షసాయి, కార్యాలయ సిబ్బంది సాయినాథ్ పాల్గొన్నారు.



15ఎంబిఎన్ఆర్ 25: యోగా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎస్సీ వసతి గృహంలో విచారణ చేపట్టిన అధికారులు

**లింగాల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** ఎస్సీ వసతి గృహంలో నాణ్యత లేని భోజనాలు పెడుతున్నారని బుధవారం రాత్రి 8 గం.ల సమయంలో విద్యార్థులు రోడ్డుపై ఆందోళన చేపట్టిన సంఘటనపై గురువారం అధికారులు విచారణ చేపట్టారు. మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహానికి అసిస్టెంట్ ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి సుదర్శన్, ఎంపిపి లింగమ్మ, ఎంపిడిఓ గీతాంజలి, తహసిల్దార్ మునిరొద్దిన్‌తో కలిసి హాస్టల్ సందర్శించి హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. వార్డెన్ కృష్ణయ్య స్థానికంగా ఉండడం లేదని, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే అనేక రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అసిస్టెంట్ ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి సుదర్శన్ మాట్లాడుతూ జిల్లాలో 30 హాస్టల్‌లో పర్యవేక్షణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదికను అందజేస్తామని తెలిపారు. మిగతా వసతి గృహాలలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కంసాన్‌పల్లిలో గంగమ్మ దేవాలయానికి భూమిపూజ

## ఆలయ నిర్మాణానికి రూ. 2.5లక్షలు ప్రకటించిన సతీష్ మాదిగ

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కులదేవత అయిన గంగమ్మ దేవాలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. పూజా కార్యక్రమానికి అచ్చంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు సతీష్ మాదిగ నిర్మాణానికి అయ్యే ఖర్చులలో భాగంగా రూ. 2 లక్షల 50 వేలు సంఘానికి ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. అదేవిధంగా ఆలయ నిర్మాణ పనులు చేపడుతుండగా మరో రెండన్నర లక్షలు విడతల వారిగా అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులదేవతల ఆశీర్వాదాలతో ప్రజలమధ్యకు వస్తున్నానని సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలన్నారు. బిజెపి నియోజకవర్గ నాయకులు సతీష్ మాదిగ, ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, సర్పంచ్ లక్ష్మినారాయణలు భూమిపూజకు హాజరు కావడంతో సంఘం సభ్యులు, మహిళలు వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వారితో పాటు సంఘం కమిటి అధ్యక్షుడు గొర్ల మల్లయ్య, ఉపాధ్యక్షుడు చీమర్ల వెంకటయ్య (సిఎం), చీమర్ల శ్రీను, కార్యదర్శి మాడిశెట్టి మల్లేష్,కమిటి సభ్యులు హనుమంతు, రేణయ్య, సైదులు, నారాయణ, నిరంజన్, తిరుపతయ్య, హుస్సేన్, చీమర్ల శ్రీనివాసులు, చీమర్ల యాదయ్య, చీమర్ల మధు, దేవయ్య, లక్ష్మినారాయణ, అర్జున్, నిరంజన్, బిజెపి జిల్లా కార్యదర్శి సైదులు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, ఎల్లయ్య యాదవ్, ఆనంద్ పాల్గొన్నారు.



గంగమ్మ దేవాలయానికి భూమిపూజ చేస్తున్న సతీష్ మాదిగ

వడ్డెరలతో ప్రత్యేక సమావేశం...

మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో గురువారం వడ్డెర సంఘం వారితో అచ్చంపేట బిజెపి నాయకులు సతీష్ మాదిగ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి కుందేళ్ల సైదులు యాదవ్, వెంకటేష్ మాదిగ, నడింపల్లి బిజెపి నాయకులు కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం మొక్కలు పెంచుకొండి...

**- ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకొండి... - జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్**

**వెల్దండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**నీటి వసతి కలిగిన, ఆసక్తి ఉన్న ప్రతి రైతు తమకున్న పొలాల్లో ఆయిల్ ఫాం తోటలు పెంచుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగబడి పొంది ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్ రైతులకు సూచించారు. గురువారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో రైతు వేధికలో సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర్‌రావు, రైతు వేధిక కన్వీనర్ భూపతిరావు, మండల ఏఓ మంజుల ఆధ్వర్యంలో అయిల్ ఫాం మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మన ప్రాంతంలో 111 ఎకరాల్లో ఆయిల్ ఫాం మొక్కలు సాగు చేస్తున్నారని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకంతో సబ్సిడీమొక్కలు, బిందు సేద్యం పరికరాలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఒక మొక్క విలువ రూ.193లకు గాను రైతు ఒక్క మొక్కకు రూ20లు చెల్లించి సాగు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ పెంపకం మూడు సంవత్సరాల పాటు రైతు కష్టపడి సాగు చేసుకుంటే 4వ సంవత్సరంలో 5టన్నుల వరకు అయిల్ ఫాం గెలలు వస్తాయని, దీంతో ఎకరాకు రూ.70 నుంచి రూ.1లక్ష వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఇప్పటి వరక ఇతర దేశాల నుంచి అయిల్ ఫాం దిగుబడి పొందేవారమని, ప్రస్తుతం మన దేశంలోనే అయిల్‌ఫాం మొక్కలు పెంచుకొని ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకునే పరిస్థితి నెలకొందన్నారు. 5 ఎకరాల లోపు వరకు ఉన్న రైతులకు 90శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100శాతం, 5 లోపు ఎకరాలకు పైబడి ఉన్న వారికి 80శాతం డ్రిప్‌కు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నీటి వసతి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పుణ్యమూర్తి జంగయ్య, రైతులు మల్లయ్య, సత్యనారాయణ, రాంచంద్రయ్య, జగత్‌రెడ్డి, వీరేందర్, నారయ్య, ఏఈఓ అనితతో పాటు తదితరులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న
జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్

## మిర్చి పంట నష్టపోయిన రైతులకు

# ఎకరాకు రూ. లక్ష పరిహారం అందించాలి...

**-తెలంగాణ రైతు సంఘం డిమాండ్.**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**మిర్చి పంట సాగు చేసిన రైతులు తెగుళ్ల వల్ల వైరస్ సోకి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.1లక్ష నష్ట పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో బిజనపల్లి, తాడూర్, తెల్కపల్లి, నాగర్‌కర్నూల్, అమ్రాబాద్‌తో పాటు ఇతర మండలాల్లో ఖరీఫ్‌లో మిర్చి పంటను అధికంగా సాగు చేశారని, అధిక వర్షాలు రావడంతో వైరస్ సోకి కల్తీ విత్తనాల తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసాయాధికారులు జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ శాస్త్రవేత్తలు తెల్కపల్లి మండలంలోని కారువగ గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించారు. పంట నష్ట వివరాలు ప్రభుత్వానికి నివేధిస్తామని శాస్త్రవేత్తలు తెలిపారన్నారు. మిర్చి పంట సాగుచేసిన రైతులు ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారని, ఎకరాకు రూ.14వేలు కౌలు చెల్లించి సాగు చేశారని, చివరకు కౌలు కూడా చేతికి రాని పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే జిల్లా కలెక్టర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశ్యనాయక్, సభ్యులు నాగరాజుగౌడ్, వెంకటేష్, మాలిక్, శంకర్, బాలరాజు, కుర్మయ్య, రాగి నారాయణరెడ్డి, కాశన్న, భగవంతు, ఆనంద్, శశిధర్‌రెడ్డి, మల్లేష్, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.



కలెక్టర్ కార్యాలయ
అధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# వెల్టూరులో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు క్లస్టర్ పరిధిలోని వెల్టూరు గ్రామంలో గురువారం రైతులకు విత్తనశుద్ధిపై మండల విస్తీర్ణాధికారి భరత్‌కుమార్ అవగాహన కల్పించారు. యాసంగిలో సాగు చేసుకున్న వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులు యాసంగిలో వేరుశనగ పంట కోసం విత్తనాలు విత్తేముందు విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. విత్తనాలు విత్తుకునే సమయంలో కిలో విత్తనానికి గ్రాము కేబుకోనోజోల్ లేదా మూడు గ్రాముల మ్యాన్‌కోజెల్ పొడిని విత్తన శుద్ధి చేసుకుంటే మొదటి దశలోనే నేలనుంచి వ్యాపించే తెగుళ్లను అరికట్టవచ్చని ఆయన సూచించారు. అలాగే ప్రస్తుతం వేరుశనగ పంటకు పొగాకు లద్దె పురుగు ఆశించినట్లు ఆయన పరిశీలనలో వెల్లడైనట్లు తెలిపారు. వాటి నివారణకు నోవాల్యురన్ 200 మి.లీ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి సాయంత్రం వేళల్లో లద్దెపురుగు మందు పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు పొగాకు లద్దె పురుగు మందును ఉదయం లేదా మధ్యాహ్నం వేళల్లో పిచికారి చేసుకున్నారని అందుకే పురుగు చనిపోవడం లేదని సూచించారు. వేరుశనగ విత్తిన 40 రోజులకు మొదటి పూతదశలో ఎకరానికి 200ల కిలోల జిప్సం వేసుకోవాలని సూచించారు. జిప్సం వాడడం వల్ల ఊడలు మంచిగా దిగి కాయలు గట్టిగా అవుతాయని ఆయన పేర్కొన్నారు. పత్తి రొట్టెలను పొలంలోనే కాల్చడం వల్ల భూమి సారం కార్బనేట్ శాతం తగ్గి దిగుబడి ఆశించినంత రాదన్నారు. విస్తార్ణాదికారితో పాటు రైతులు లక్ష్మయ్య, సత్తయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.



వెల్టూరులో విత్తన శుద్ధిపై
అవగాహన కల్పిస్తున్న విస్తీర్ణాధికారి భరత్

# మాజీ సర్పంచ్ జంగయ్యయాదవ్ విగ్రహావిష్కరణ...

**- పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి**





**కల్వకుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:**ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకొని గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి, జూపల్లి మాజీ గ్రామ సర్పంచ్ కీ॥శే॥ నకినమోని జంగయ్యయాదవ్ అని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు పేర్కొన్నారు. గురువారం చారకొండ మండలం జూపల్లి గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ నకినమోని జంగయ్యయాదవ్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీచైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచి, కాలంతో పరిగెత్తి, విరామమెరుగని విక్రమార్కుడిలా పనిచేసి గ్రామాభివృద్ధిలో పాలు పంచుకున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల విజయేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గుర్వయ్యగౌడ్, వెల్దండ, చారకొండ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ...

**ఊర్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన పోలే ఆంజనేయులు గత ఐదు రోజుల క్రితం మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కబడ్డీ మరియు కరాటే అసోసియేషన్ జిల్లా చైర్మన , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి ఆంజనేయులు మృతి పట్ల సతాపం వ్యక్తపరుస్తూ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. బీఆర్ఎస్ నాయకులు పి.చంద్రకాంత్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల జంగయ్య,ప్రదీప్‌గౌడ్, కృష్ణకుమార్, యాదయ్య, కృష్ణయ్య, బొందయ్య, చిన్నయ్య, వెంకటయ్య, వెంకట్‌స్వామి, మల్లేష్, రాజు, బాలరాజు తదితరులు ఉన్నారు.



## సీఎం సహాయనిధి అందజేత..

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని కంసాన్‌పల్లి తండాకు చెందిన కాట్రావత్ మత్రునాయక్‌కు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును గురువారం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌రావు చేతులమీదుగా అందజేశారు. బాధితుడు గతంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. చికిత్స నిమిత్తం అయిన ఖర్చు కింద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన చెక్కును అందజేశారు. అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌తో పాటు మండల యూత్ అధ్యక్షులు వెల్టూరు బాలరాజు, రవినాయక్‌లు ఉన్నారు.



## సదగోడులో ఆర్థిక సహాయం అందజేత

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని సదగోడు గ్రామంలో మహేష్ యాదవ్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం అచ్చంపేట బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, సహదేవ్, రవితేజ, అంజి, రామకృష్ణ, మహేష్,శేఖర్ తదితరులు ఉన్నారు.



## నర్సరీ పనుల పరిశీలన

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని దాసర్లపల్లి, మామిళ్లపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలలో గురువారం ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు నర్సరీ పనులు పరిశీలించారు. నర్సరీలో మట్టినింపే పనులను రోడ్డు మార్గంలో తొలగిపోయిన మొక్కల స్థానంలో పాదులు తీయించి మొక్కలు నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎంపిడిఓ లక్ష్మణ్‌రావుతో పాటు ఈజిఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, ఈసి రవి, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమాపతిచారి, మల్లేష్, సత్యనారాయణ, సర్పంచ్‌లు స్వర్ణలత, కల్పనా పరమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఖాజారత్నం, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి...

మొదటి పేజీ తరువాయి భాగం...

పరిశీలించి మాట్లాడారు. తడిసిన, మొలకెత్తిన, రంగు మారిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్‌యార్డ్ అధికారులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్‌రెడ్డి, నరసింహ, సుందర్‌గౌడ్, విజయ్, పర్వతాలు, నరేష్‌చారి, వివేకానంద్, శ్రీధర్, పరుశరాములు, శ్రీకాంత్, నవీన్, వివేక్ తదితరులు ఉన్నారు.

## మన ఊరు మనబడి పనులను పక్షంలోగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం...

ఎంపిక కాబడిన వాటిని వెంటనే పూర్తిచేసి ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేయాల్సిన పనులలో జాప్యం లేకుండా విద్యుత్, ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, పెయింటింగ్, పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులను పక్షం రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎల్ఎన్ క్లాసులు సమయానుసారంగా పూర్తి చేయాలని ప్రతి విద్యార్థికి ఓ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని ఇదివరకు వారికి అందించిన మెటీరియల్, పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి చేరుకోవాలని విద్యార్థుల పట్ల శ్రద్ధను పెంచాలన్నారు. క్లాస్ రూమ్‌లలో బోధించే సమయంలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహాయంతో బోధించాలని తప్పనిసరిగా అవసరమున్న చోట్ల విద్యుత్ లైట్లను వెలిగించాలని సూచించారు. పనులు నత్తనడకన నడుస్తున్నాయని ఏఈ, డిఈలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లారోడ్డు భవనాల శాఖ అధికారి రాములు, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, ఎంఈఓ గోపాల్‌నాయక్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఏఈ విష్ణు, గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాములతో భూగర్భ జలాల పెరుగుదల..

- సాగునీటి రాక చారిత్రాత్మకం
- భవిష్యత్ తరాలకు ఉజ్వల భవిష్యత్తు
- గణపురం రిజర్వాయర్‌కు టెండర్లు పిలుస్తాం
- రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



గణప సముద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** కాల్వలు వాగులపై నిర్మించిన చెక్ డ్యాములతో నీటి నిల్వలు పెరిగి భూగర్భ జలాల పెరుగుదల పెంపొందుతుందని గురువారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కర్ణెతాండ లిఫ్టు పనులను, సల్కలాపూర్ చెక్ డ్యామ్, అప్పారెడ్డిపల్లి చెక్ డ్యామ్, వెంకటంపల్లి చెక్‌డ్యామ్ లను మంత్రి నిరంజన్‌రెడ్డి సందర్శించారు. సాగునీటి వనరులతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరగడంలో రాష్ట్రంలోనే వనపర్తి మొదటి స్థానంలో ఉందని ఆకాంక్షించారు. సాగునీరు అందని ఎత్తైన ప్రాంతమైన కర్ణెతాండ రూ.76కోట్లతో లిఫ్టు పనులను చేపడుతున్నామని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని 216 గ్రామాల్లో కృష్ణా నీరు పారించి సస్యశ్యామలం చేశామని అన్నారు మిగిలిపోయిన కాశీంనగర్ రేమొద్దుల గ్రామాల్లో త్వరలోనే సాగునీటి పంపిణీకి రిజర్వార్ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. భవిష్యత్ తరాల కోసం కరువును శాశ్వతంగా దూరం చేయడానికి సాగునీటిని అందిస్తున్నామని అన్నారు. వనపర్తి నియోజకవర్గంలో 98వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నామని అన్నారు. వేరుశనగ పంటలో వనపర్తి అగ్రగామిలో నిలు స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో వ్యవసాయాధారిత పరిశ్రమలు నియోజకవర్గానికి వస్తాయని అన్నారు. సుమారు 100మంది వ్యవసాయ ఉత్పత్తుల పరిశ్రమల కోసం వ్యాపారస్తులు యూనిట్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. శరవేగంగా గ్రామాల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఘణపురం, పెద్దమందడి బ్రాంచ్ కాల్వలను తక్కువ సమయంలో పూర్తి చేయగలిగామని తెలిపారు. గణప సముద్రం బుద్దాం చెరువులను పునరద్ధరించడానికి ఇరిగేషన్ అధికారులను పురమాయిస్తున్నామని అన్నారు. 700 సంవత్సరాల చరిత్ర గల గణప సముద్రం చెరువుకు కృష్ణా జలాలు రప్పించి రైతుల జీవనోపాధి పెంపొందించడం పూర్వ జన్మ సుకృతంగా అభివర్ణించారు. గణప సముద్రం చెరువును రిజర్వాయర్‌గా మార్చడం చరిత్రకు సాక్షంగా మిగిలిపోతుందని అన్నారు. త్వరలో రిజర్వాయర్‌కు టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. గ్రామాల్లో చెక్ డ్యామ్‌ల నిర్మాణం, రిజర్వాయర్ ల ఏర్పాటు ఎన్నికల కోసం కాదని భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్ నిమిత్తం అని అభివర్ణించారు. ఘణపురం బ్రాంచ్ కెనాల్ ను పునరుద్ధరిస్తే రిజర్వాయర్ పనులను వేగవంతం చేస్తామని అన్నారు. కాకతీయుల కాలం నాటి గణప సముద్రంకు 700 ఏళ్లపై చిలుకు చరిత్ర కలదని చెరువుకు లీకేజీలు, పగుళ్ల రావడంతో చెరువును పునరుద్ధరించవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రిజార్వయర్ ఏర్పాటు కు రూ.45కోట్లను కేటాయించినట్లు అన్నారు. ఒక్క గణప సముద్రం రిజ్వాయర్ తో 10వేల ఎకరాలకు సాగు నీరు అందించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామని అన్నారు. ఈనెల 19వ తేదీన వనపర్తిలో కొత్తగా మంజూరైన గురుకుల డిగ్రీ కళాశాలను అగ్రీకల్చర్ కళాశాలగా మార్పు చేస్తూ తరగతి గదులు ప్రారంభిస్తామని అన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని అన్నారు. నూతనంగా వ్యవసాయ మార్కెటన కమిటీ వైస్ చైర్మెన్ ఎంపికైన తీనేటి బాలీశ్వర్ రెడ్డి వ్యవసాయ డైరెక్టర్లుగా దవాఖానా సత్యనారాయణ,చీపుర్ల శ్యామ్ సుందర్‌రెడ్డి ఎంపికైనందున శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందిజేసి అభినందలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎంపీపీ కృష్ణా నాయక్, జడ్పీటీసీ సామ్యా నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి, మాజీ వ్యవసాయ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, సర్పంచులు క్యామ వెంకటరమణ, గిరిజమ్మ, వెంకటేష్, కృష్ణవేణి కృష్ణయ్య, అరుణాదేవి సురేందర్, శేషయ్య, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు బాలీశ్వర్ రెడ్డి, పురేందర్‌రెడ్డి, కరీంపాష, సుదర్శనాచారి, సత్యం, శ్యామ్‌సుందర్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ తూడి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## బ్రహ్మోత్సవాల బ్రోచర విడుదల



బ్రహ్మోత్సవాల బ్రోచర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

**కెటిదొడ్డి,డిసెంబరు 15 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధలోని మాచర్ల గ్రామానికి సంబంధించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) బ్రోచర్లను ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.కార్యక్రమంలో సర్పంచ్ సిద్దిరామప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులుశ్రీనివాస్‌రెడ్డి,రామకృష్ణనాయుడు, రమేష్, ప్రతాప్‌గౌడ్,వెంకటేష్,సత్యనారాయణ, ముక్కరన్న, ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం చెంత పదర జడ్పీటిసి

**పదర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఢిల్లీలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పదర మండలానికి చెందిన జడ్పీటిసి ముడావత్ రాంబాబు నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ సీఎంకెసిఆర్ కలిసి కాసేపు ముచ్చటించినట్లు వారు తెలిపారు. గిరిజన బిడ్డ, చిన్నతనంలో రాజకీయంగా ఎదగడం, పార్టీ కోసంపనిచేసే తీరును సీఎం కెసిఆర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. సీఎంను కలిసే అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ప్రశంసలు వెదజల్లుతున్నాయి.

## రైలు పట్టాలపై పడి వ్యక్తి ఆత్మహత్య

**రాజాపూర్,డిసెంబరు 15 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి వద్ద గురువారం రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని రైల్వే పోలీసులు గుర్తించారు. చనిపోయిన వ్యక్తి ముదిరెడ్డిపల్లి గ్రామ శివారులోని సల్గుటి కంపెనీలో పనిచేసే వెస్ట్‌బెంగాల్ రాష్ట్రం హమాల్ హండ, పుర్బ మేదినిపూర్‌కు చెందిన ప్రతాప్‌దాస్‌గా గుర్తించామని, కొన్ని రోజుల కిందట గ్రామానికి వెళ్లి వచ్చి తిరిగి పనిలో చేరి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే హెడ్ కానిస్టేబుల్ టి. కృష్ణ తెలిపారు.

## రక్షా మంత్రి శాస్త్రీయ సలహాదారు, డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఢిల్లీలోని భీఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్‌చైర్మన్లు ఎడ్మ సత్యం, రాజు, టోల్‌గేట్ నిర్వాహకులు కొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, రైతుసంఘంఅధ్యక్షులు భాస్కర్ రావులు రక్షా మంత్రి శాస్త్రీయ సలహాదారు, డీఆర్‌డీఓ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డినిమర్యాద పూర్వకంగాఆయనచాంబర్‌లో కలిసి పుష్పగుచ్చం అందించారు.

## ప్రగాఢ సానుభూతి తెలిపిన అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు కిశోర్



**కెటిదొడ్డి, డిసెంబరు15 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గంలో మానవపాడు మండలం, కొరివిపాడు గ్రామంలో సీనియర్ రాజకీయ నాయకులు మందల నారాయణరెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయాన్ని పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరితో పాటు మానవపాడు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి,శివరాంరెడ్డి,పుల్లారెడ్డి, తిమ్మారెడ్డి,మహేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆనంద్, వెంకట్రాములు, భీమేష్, హుస్సేన్, విజయ్ ఉన్నారు.

## 18న దేవరకద్రలో పదునెట్టాంబడి సామూహిక పడిపూజ



**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఈ నెల 18న శ్రీ పందళ బాలుని పదునెట్టాంబడి సామూహిక పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక గురుస్వామి కొవ్వూరు కరణంరాజుస్వామి తెలిపారు. ఆ రోజు ఉదయం 10లకు స్థానిక యంఆర్‌ఓ కార్యాలయంవద్ద ఈపూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మధ్యాహ్నం 1లకు భిక్ష(అన్నసంతర్పణ) కార్యక్రమాన్ని నిర్వమిస్తు న్నామన్నారు. సాంప్రదాయరీతిలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తా మన్నారు. కావున ఈ కార్యక్రమానికి అయ్యప్పభక్తులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కరణంరాజు స్వామి కోరారు.

# విద్యార్థుల ఏకాగ్రతకు యోగా తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎంఓ సతీష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్15, ప్రభాతవార్త:** ఆరోగ్యాన్ని కాపాడేందుకు యోగా చక్కటి క్రీడాంశం. విద్యార్థులు ధృడత్వం సాధిస్తూ మానసికంగా ఒత్తిడిలను అధిగమించేందుకు ఉపయోగపడే యోగాను పాఠశాలల్లో విద్యార్థులకు పకడ్బందిగా అమలు పర్చాలని ఎంఎంఓ సతీష్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో జరుగుతున్న యోగా ఒరియెంటేషన్ కార్యక్రమంలో 4వ రోజు గురువారం ఎంఎంఓ సతీష్ హజరై మాట్లాడుతూ... యోగా ప్రతి విద్యార్థికి నేర్పించాలని, యోగా నేర్చుకున్నప్పుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి మంచిగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్క వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతి రోజు విద్యార్థులకు యోగా నేర్పించాలన్నారు. పాఠశాలలో ప్రధానోప్యాయులు తర్వాత వ్యాయామ ఉపాధ్యాయులే కీలకమని,పాఠశాల క్రమశిక్షణ మొత్తం కూడా వ్యాయామ ఉపాధ్యాయులపైన ఆధారపడి ఉంటుందని, వ్యాయామ ఉపాధ్యాయులందరు సమర్ధవంతంగా పనిచేసినప్పుడే పాఠశాలలోని విద్యార్థులకు మంచి విద్యను,ఆటలను అందించగలుగుతామన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదన్నారు.

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

### -ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ

**కల్వకుర్తి, డిసెంబర్15, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహయనిధి పేద ప్రజల పాలిటవరమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం కుర్మిద్ధ తాండకు చెందిన ఎం.రజితకు నిమ్స్ ఆసుపత్రిలో అయ్యే ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.1,50లక్షల ఎల్‌ఓసీ, ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండకు చెందిన అభినవ్‌కు మంజూరైన రూ.20వేల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎంరిలీఫ్ ఫండ్‌కుధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, ఎంపీపీ అనిత విజయ్, నాయకులు వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ అంజన్‌రెడ్డి, వంశీనాయక్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, తెరాస జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య



కబడ్డి ముగింపు క్రీడల్లో పాల్గొన్న సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, తెరాస జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య

**లింగాల,డిసెంబరు 15 ప్రభాతవార్త:** నేటి సమాజంలో విద్యార్థులకు క్రీడలు చాలా ముఖ్యమని సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, తెరాస జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత పది రోజులుగా జరిగిన నాగర్‌కర్నూల్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డి ముగింపు క్రీడలు నిర్వహించారు. ఈసందర్బంగా సర్పంచ్ కోనేటి తిరుపతయ్య తెరాస జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు శారీరక వ్యాయామం కూడా లభిస్తుందన్నారు. చదువులో రాణించడానికి క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. లింగాల మారుమూల ప్రాంతంలో రాష్ట్రస్థాయి ముగింపు క్రీడలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి జిల్లా కేంద్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. రేపటి నుంచి 19 వరకు 32వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని టీం కోచ్ అబ్దుల్లా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్,కోశాధికారి సీతారాంనాయక్,ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సునిత

**వనపర్తి టౌన్,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిసెంబర్ 15,16వ తేదీ ఆశవర్కర్స్ యూనియన్ సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి జిలాన లకమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం మర్రికుంట దగ్గర వంట వార్పు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ రూ.26వేలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లుగా వేతనం రూ.10వేలు ఇవ్వాలని పారితోషికం లేని సర్వేలకు అదనపు పారితోషికం ఇవ్వాలని ఫిక్స్ వేతనం నిర్ణయం చేయాలని గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు వినతి చేశామని అన్నారు. ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిం చాలని ఆశా కార్యకర్తలకు అందరిని ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. పని భారం పెరగడంతో పాటు చేస్తున్న పనులకు అదనంగా రోగుల నుండి స్కూటామి డబ్బాల ద్వారా సేకరించి పీహెచ్‌సీలో పరీక్షలు చేయించారని ఒత్తిడి చేస్తున్నారు. దీనివల్ల ఆశా కార్యకర్తలు టీబీతో చనిపోతున్నారని ఈ సర్వేలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని జనవరి 18 నుండి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నరని ఈ కార్యక్రమాన్ని కూడా ఆశకార్యకర్తలు ఒక్క రూపాయి కూడా రాదని తెలిపారు. ఇప్పటికి అదన పారితోషికం పనులు లేని అనేకం చేస్తున్నారు. అదన పారితోషికం పనులు లేని అనేకం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదనంఅ ఏమి ఇవ్వడం లేదు వైద్యశాఖ డిపార్ట్‌మెంట్ పనులే కాకుండా గ్రామపంచాయితీ డిప్మార్ట్మెంట్ సంబంధించిన ప్రతి పనిని కూడా వీరిపై వేస్తున్నారని అన్నారు. ఎగ్జామ్స్ సెంటర్లో వద్ద డ్యూటీలు వేస్తున్నారని, ఎలక్షన్ డ్యూటీలో బీఎల్ఓ గా పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ముఖ్యమైన పథకం తీసుకొచ్చినా ఆశా కార్యకర్తలను ముందుండి పని చేసేలా రాష్ట్ర ప్రభుత్వ చేస్తుందని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వెనక్కి తీసుకోకపోతే ఈనెల 15, 16 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 48 గంటల నిరవధిక ధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, శ్రీహరి, మదన్ జిల్లా నాయకులు నందిమల్ల రాములు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత ఆధార్ కేంద్రం ప్రారంభం



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేషిని

**కొత్తకోట,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద శాశ్వత ఆధార్ కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేషిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి కొత్త కార్డు పొందాలని, ముఖ్యంగా 2011 నుండి 2016 ఆధార్ నమోదు చేసుకున్న వారు ఆధార్ కేంద్రాన్ని పందర్శించి కొత్త ఆధార్‌కార్డు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రమేష్ నాయక్, కౌన్సిలర్లు ఖాజామైనుద్దీన్, తిరుపతయ్య, సంధ్యరవీందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు వసీం, వహిద్, సాజద్‌అలీ, వినోద్ సాగర్, ఆనంద్ రెడ్డి,ఆధార్ కేంద్ర నిర్వాహకులు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంగ్లీష్ ఫెస్ట్ ఆంగ్ల దినోత్సవం



ఇంగ్లీష్ ఫెస్ట్ ఆంగ్ల దినోత్సవంలో వివిధ రకాల అంశాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**పెద్దమందడి,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడి లోగురువారం ఇంగ్లీష్ ఫెస్ట్ (ఆంగ్ల దినోత్సవం) నిర్వహించినట్లు ఆంగ్ల ఉపాధ్యాయుడు నాగరాజు పేర్కొన్నారు. వీరితో పాటు ఆంగ్ల ఉపాధ్యాయులైన మహానంది, రఫీ ఈ ఫెస్ట్‌కు సంబందించిన కార్యక్రమాలు నిర్వహించారు.స్పీకింగ్, లెర్నింగ్, వొకాబులరీ, గ్రామర్ అంశాలను సులభంగా ఎలా మాట్లాడాలో వివిధ రకాల అంశాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ప్రారంభించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మెన్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలకు వనపర్తి జిల్లా విద్యార్థులు ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**ఖిల్లాఘనపురం,డిసెంబర్15 ప్రభాతవార్త:** డిసెంబర్ 18న మహబూబాబాద్ జిల్లాలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనడానికి వనపర్తి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి కి 16 సంవత్సరంలో సీ.ప్రణవి, జి.లక్ష్మీ,మరియ నాయక్, ఆర్.శివ,18 సంవత్సరాలోపు ప్రవీణ్, తిరుపతి, యాదయ్య, గణేష్, వీర గౌతమ్,రాము,20సంవత్సరాలోపు సరళ, స్వాతి, అశ్విని, చందన, పూజ,నాగరాజు, అనిల్,రాజేష్, రాజశేఖర్,సంజీవ్,ఎమ్‌సీఎన్ పి.సతీష్, డి.నవీన్, పి.రాహుల్, ఎ.భరత్, టి.విష్ణులు ఎంపికయ్యారు. ముఖ్య అతిథులుగా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు బొల్లిమోని లక్ష్మయ్య, ఘణపురం సర్పంచ్ వెంకటరమణ, ఘణపురం ఆర్గనైజేషన్ సెక్రటరీ, ఎ.దేవేందర్,భీమ్‌రాజ్,జి.నాగరాజు,పర్వతాలు,భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఇంటర్ సొసైటీ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** భద్రాచలంలో నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు నిర్వహించిన 6వ ఇంటర్ సొసైటీ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన నాగర్‌కర్నూల్ మైనార్టీ గురుకుల విద్యా సంస్థ విద్యార్థులను తెలంగాణ మైనార్టీ విద్యా సంస్థల కార్యదర్శి పి.షఫీ ఉల్లా అభినందించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో విద్యార్థులను పిలిపించుకొని సన్మానించారు. భవిష్యత్తుల్లో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు పేరు తీసుకొని రావాలన్నారు. ఈ క్రీడల్లో జిల్లా నుంచి పాల్గొన్న విద్యార్థులు టెన్నికాయిట్ అండర్ 17 విభాగంలోముబష్షిర్ గోల్డ్ మెడల్, కబడ్డీ అంబర్ 14 విభాగంలో నరేంద్ర రెండో బహుమతి సాధించారు. కబడ్డీఅండర్ 17 విభాగంలో ఖాజా, అండర్19 విభాగంలో సర్వేశ్వర్ అద్భుత ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, విద్యార్థులు ఉన్నారు.

## 19న మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**రాజాపూర్,డిసెంబరు 15 ప్రభాతవార్త:** ఈనెల 19న ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం పెద్దాయపల్లి రైతు వేదిక దగ్గర సభా ప్రాంగణం ఏర్పాట్లను నూతన ఎఎంసి చైర్మన్ రజని జగన్‌నాయక్ ఆధ్వర్యంలో పనులను పరిశీలించారు.కార్యక్రమంలో పెద్దాయపల్లి గ్రామ సర్పంచ్ శంకర్, చెన్నంగులగడ్డ తండా సర్పంచ్ రవినాయక్, ఎఎంసి డైరెక్టర్ మనో హర్‌రెడ్డి, చెన్నంగులగడ్డ తండా ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ రైతు కమిటి ఉపాధ్యక్షులు భూపాల్‌రెడ్డి, తిరుమలాపూర్ నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు గురువారం 61 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2329 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1859 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఎల్‌ఓసీ అందజేసిన మంత్రి



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎంపీపీ మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 15 ప్రభాతవార్త:** ముందరితాండ గ్రామానికి చెందిన మేఘావత్ గౌడ్ నాయక్ కుమారుడు మేఘావత్ పాండు అనే వ్యక్తి గత కొంత కాలంగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ హాస్పిటల్ చికిత్స తీసుకుంటున్న ఎం.పాండు కు తెలంగాణ ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1.50వేలు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి చొరవతో కుటుంబ సభ్యులకు సీఎంరిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ చెక్కును అందజేయడంతో ముందరితాండ గిరిజనులు ఆపదలో ఆదుకున్న తెలంగాణ ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, పెద్దమందడి మండల ఎంపీపీ మేఘారెడ్డి కి సర్పంచ్ జయంతిశంకర్ గిరిజనులుహర్షంవ్యక్తంచేసికృతజ్ఞతలు తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ దేవరకద్ర మండల అధ్యక్షుడిగా రమేశ్‌చారి

**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** దేవరకద్ర మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 కమిటి అధ్యక్షుడిగా రమేశ్‌చారి(ఆంధ్రజ్యోతి)ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అలగే గౌరవ అధ్యక్షుడిగా వేపూరి చంద్రశేఖర్(సాక్షి),ఉపాధ్యక్షులుగా ఎల్లప్ప(సూర్య), ప్రాణేష్‌చారి (ఆంధ్రప్రభ) ,ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్(సాక్షి).కోశాధికారిగా శ్రీనివాస్(ఈనాడు),సంయుక్త కార్యదర్శిగా షఫి (నమస్తే తెలంగాణ),సభ్యులుగా మల్లికార్జున్,శివప్రసాద్,శ్రీనివాసులు,రఘువీర,నరేష్‌లను ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 కమిటి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి శివకుమార్‌ల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవరకద్ర మండల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 కమిటి అధ్యక్షుడు రమేశ్‌చారి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానన్నారు.

## మధుయాష్కిగౌడ్‌ను కలసిన టీపీసీసీ ప్రధానకార్యదర్శి ప్రదీప్‌కుమార్‌గౌడ్



**దేవరకద్ర,డిసెంబరు 15 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో గురువారం టీపీసీసీ ప్రచారకమిటీ చైర్మెన్ మధుయాష్కిగౌడ్‌ను దేవరకద్రకు చెందిన టీపీసీసీ ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ కలిశారు. మధుయాష్కిగౌడ్ పుట్టినరోజు సందర్బంగా ఆయనను కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ కలసి శాలువాతో సన్మానించారు. అలాగే పుష్పగుచ్చాన్ని కూడ అందచేశారు. ఈ సందర్బంగా జిల్లాలో పార్టీ పరిస్థితిని ఆయనకు ప్రదీప్‌కుమార్‌గౌడ్ వివరించారు. పాలమూరు జిల్లాలో పార్టీ పటిష్టతకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయనతో కాసేపు చర్చించినట్లు ప్రదీప కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి సంజీవ్‌ముదిరాజ్,మక్తల్ నియోజకవర్గ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ ఉపాధ్యక్షులుగా జూలూరి రమేష్‌బాబు



జూలూరి రమేష్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జూలూరి రమేష్‌బాబును లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, వాసవీక్లబ్ కోఆర్డినేటర్ లయన్ కలిమిచెర్ల రమేష్ జూలూరి రమేష్‌బాబును శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జూలూరి రమేష్‌బాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని లయన్ కలిమిచెర్ల రమేష్, సభ్యులు అకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ పీఆర్‌ఓ చిగుల్లపల్లి శ్రీధర్, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, కలిమిచెర్ల గోపాల్, శ్రీను, ఇరువెంటి రమేష్, కృష్ణయ్య, చంద్రశేఖర్, చిదిరే శ్రీను తదితరులు ఉన్నారు.

## రాజాపూర్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకట్‌రెడ్డి



**రాజాపూర్,డిసెంబరు 15 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల నూతన ఎస్సైగా జి. వెంకట్‌రెడ్డి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కల్వకుర్తి పట్టణ 2 ఎస్సైగా విధులు నిర్వ హించిన వెంకట్‌రెడ్డి గురువారం సాయంత్రం రాజాపూర్ మండల సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్బంగా నూతన ఎస్సై వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల ప్రజలు సహకరించాలని కోరారు. తన దృష్టికి వచ్చిన ఎలాంటి సమస్యలనైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంతకుముందు హైదరాబాద్‌లోని మీర్‌పేట్, కల్వకుర్తి పట్టణాల్లో ఎస్సైగా విధులు నిర్వహించినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.

## సుస్థిర వ్యవసాయ పథకంపై అవగాహన



**ఖిల్లాఘణపురం,డిసెంబర్15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో గురువారం సుస్థిర వ్యవసాయ కుటుంబ పథకం పనై అవగాహన కల్పించారు. రెసిలియంట్ అగ్రికల్చర్ హౌస్ హోల్డర్స్ లో భాగంగా నాబార్డ్ సంస్థ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతులతో క్షేత్ర సంఘర్షణ చేసి సుస్థిర వ్యవసాయ కుటుంబ పథకంపై ముఖాముచగా మాట్లాడారు. రైతులతో పథకం పై అభిప్రాయాలను సేకరించి రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మలాసుదర్శనాచారి, నాబార్డ్ డీజీఎమ్ కిషోర్, ఏజీఎమ్ సోమసుందరన్, ఈపీటీఆర్ఐ అధికారులు శేష శ్రీనివాస్, మాధవి, వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు విజయ్ కుమార్, డీఓఏ శైలజ, ఏడీఏ ఉషారాణి, జిల్లా వ్యవసాయశాఖ డీఏఓ సుధాకర్ రెడ్డి, ఏడీఏ చంద్రశేఖర్, ఏఓ లు సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్, మండల వ్యవసాయ శాఖ అధికారి మల్లయ్య, ఏఈఓ బాలరాజు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు దుస్తుల పంపిణీ



**వనపర్తి బ్యూరో,డిసెంబరు 15 ప్రభాతవార్త:** క్రిస్మస్ పండగ సందర్భంగా వనపర్తి పట్టణంలోని బెతెస్త చర్చిలో క్రైస్తవ సోదరులకు చైర్మన్ గట్టు యాదవ్ గురువారం దుస్తుల పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండగ సందర్భంగా ప్రతిఒక్క క్రిస్టియన్ సంతోషంగా పండగ జరుపుకోవాలని ప్రభుత్వం జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి, మున్సిపల్ వైస్ చైర్మన్‌వాకిటి శ్రీధర్,జిల్లా మైనార్టీ శాఖ అధికారిణి క్రాంతి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, తహసిల్దార్ రాజేంద ర్‌గౌడ్, చర్చి ఛైర్మన్ హైజాక్, మార్టిన్ పాల్గొన్నారు.

# జిల్లాలో చౌకధర దుకాణాల నిర్వహణ బాగుంది

- కితాబునిచ్చిన కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంచాలకులు సంగీత్ సింగ్లా
- బాలానగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లలో చౌకధర దుకాణాలను తనిఖీ చేసిన డైరెక్టర్



చౌకధర దుకాణాలను పరిశీలిస్తున్న కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ సంచాలకులు సంగీత్ సింగ్లా

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 15 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద నిర్వహిస్తున్న చౌకధర దుకాణాల పనితీరు బాగుందని కేంద్ర ప్రభుత్వ ఆహార,ప్రజాపంపిణీ వ్యవస్థ సంచాలకులు సంగీత్ సింగ్లా అన్నారు. గురువారం ఆయన జిల్లాలోని బాలానగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ మండలాల్లోని పలు గ్రామాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నిర్వహిస్తున్న చౌకధర దుకాణాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా చౌకధర దుకాణాలలో ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ సరుకుల నిర్వహణ తీరు, రిజిస్టర్‌ల నిర్వహణ, రేషన్ సరుకుల తూకం నాణ్యతను పరిశీలించారు. ముందుగా ఆయన బాలానగర్ మండలం గుండేడ్, కేతిరెడ్డిపల్లి గ్రామంలోని చౌకధర దుకాణాలను తనిఖీ చేశారు. జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలోని చౌకధర దుకాణాన్ని తనిఖీ చేసి అక్కడ కూడా బియ్యం, రేషన్ కార్డులను తనిఖీ చేశారు.అంతేకాక అప్పుడే రేషన్ కోసం వచ్చిన చాకలి బక్కయ్య అనే



లబ్దిదారుదిగా ఆయన ముఖాముచ మాట్లాడారు. అలాగే హౌసింగ్ బోర్డులోని షాప్ నం 53లో కూడా తనిఖీ నిర్వహించి ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణను పరిశీలించారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని అప్పనపల్లిలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావుతో కలిసి చౌకధర దుకాణాన్ని తనిఖీ చేశారు. డీలర్‌తో మాట్లాడారు. ఆ దుకాణం పరిధిలో ఎన్ని కార్డులు ఉన్నాయని సరుకుల పంపిణీ ఎప్పుడు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ సక్రమ నిర్వహణకు అన్ని స్థాయిల్లో అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని, అంతేకాక సరుకు నాణ్యత తూకం తేడాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం డైరెక్టర్ మహబూబ్‌నగర్ సమీపంలోని పిల్లలమర్రి పర్యాటక కేంద్రాన్ని అదేవిధంగా కెసిఆర్ ఎకో అర్బన్ పార్కును సందర్శించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవర్, రెవెన్యూఅదనపు కలెక్టర్ కె.సీతారామారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జగదీష్,డిఎస్ఓ బాలరాజు,జిల్లా అటవిశాఖ అధికారి సత్యనారాయణ, టూరిజం అధికారివెంకటేశ్వర్లు,జడ్చర్ల తహసిల్దార్‌లక్ష్మినారాయణ,మహబూబ్‌నగర్‌తహసిల్దార్‌పార్థసారథి ఉన్నారు.

# మన ఊరు మనబడి పనులు వేగవంతం చేయాలి

- పనులు పూర్తయిన కెజిబివిల ప్రారంభానికి సిద్ధం చేయాలి
- మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు సైతం వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశం



**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 15 ప్రభాతవార్త:** జిల్లాలో టీఎస్ ఈడబ్ల్యుఐడిసి ద్వారా చేపట్టిన వివిధ పాఠశాలల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఈ డబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో ఆయా పాఠశాలల పనులపై సమీక్ష నిర్వహించారు. పనులు పూర్తయిన కస్తూర్బా గాంధి బాలిక విద్యాలయాలను ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు,మన ఊరు మన బడి కింద చేపట్టిన పాఠశాలల పనులు కూడా వేగవంత చేసి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకో వాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో టిఎస్ఈడబ్ల్యు ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచందర్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము, ఏఈలు ఉన్నారు.

## ఆయిల్ ఫాం మొక్కలు పెంచుకొండి...

- ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకొండి... - జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్

**వెల్దండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** నీటి వసతి కలిగిన, ఆసక్తి ఉన్న ప్రతి రైతు తమకున్న పొలాల్లో ఆయిల్ ఫాం తోటలు పెంచుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగబడి పొంది ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్ రైతులకు సూచించారు. గురువారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో రైతు వేధికలో సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర్‌రావు, రైతు వేధిక కన్వీనర్ భూపతిరావు, మండల ఏఓ మంజుల ఆధ్వర్యంలో అయిల్ ఫాం మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మన ప్రాంతంలో 111 ఎకరాల్లో ఆయిల్ ఫాం మొక్కలు సాగు చేస్తున్నారని, ప్రభుత్వం అందించే ప్రొత్సాహకంతో సబ్సిడీమొక్కలు, బిందు సేద్యం పరికరాలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఒక మొక్క విలువ రూ.193లకు గాను రైతు ఒక్క మొక్కకు రూ20లు చెల్లించి సాగు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ పెంపకం మూడు సంవత్సరాల పాటు రైతు కష్టపడి సాగు చేసుకుంటే 4వ సంవత్సరంలో 5టన్నుల వరకు అయిల్ ఫాం గెలలు వస్తాయని, దీంతో ఎకరాకు రూ.70 నుంచి రూ.1లక్ష వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఇప్పటి వరక ఇతర దేశాల నుంచి అయిల్ ఫాం దిగుబడి పొందేవారమని, ప్రస్తుతం మన దేశంలోనే అయిల్‌ఫాం మొక్కలు పెంచుకొని ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకునే పరిస్థితి నెలకొందన్నారు. 5 ఎకరాల లోపు వరకు ఉన్న రైతులకు 90శాతం, ఎస్సీ, ఎస్టీలకు 100శాతం, 5 లోపు ఎకరాలకు పైబడి ఉన్న వారికి 80శాతం డ్రిప్‌కు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నీటి వసతి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఎసీఎస్ డైరెక్టర్ పుణ్యమూర్తి జంగయ్య, రైతులు మల్లయ్య, సత్యనారాయణ, రాంచంద్రయ్య, జగత్‌రెడ్డి, వీరేందర్, నారయ్య, ఏఈఓ అనితతో పాటు తదితరులు ఉన్నారు.

## మిర్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. లక్ష పరిహారం అందించాలి...

-తెలంగాణ రైతు సంఘం డిమాండ్.



కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** మిర్చి పంట సాగు చేసిన రైతులు తెగుళ్ల వల్ల వైరస్ సోకి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.1లక్ష నష్ట పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో బిజనపల్లి, తాడూర్, తెల్కపల్లి, నాగర్‌కర్నూల్, అమ్రాబా ద్‌తో పాటు ఇతర మండలాల్లో ఖరీఫ్‌లో మిర్చి పంటను అధికంగా సాగు చేశారని, అధిక వర్షాలు రావడంతో వైరస్ సోకి కల్తీ విత్తనాల తీవ్రంగా నష్టపోయారన్నారు. వ్యవసా యాధికారులు జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ శాస్త్రవేత్తలు తెల్కపల్లి మండలంలోని కారువగ గ్రామం లో నష్టపోయిన పంటలను పరిశీలించారు. పంట నష్ట వివరాలు ప్రభుత్వానికి నివేధిస్తామని శాస్త్రవేత్తలు తెలిపార న్నారు. మిర్చి పంట సాగుచేసిన రైతులు ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారని, ఎకరాకు రూ.14వేలు కౌలు చెల్లించి సాగు చేశారని, చివర కు కౌలు కూడా చేతికి రాని పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే జిల్లా కలెక్టర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి రైతులకు నష్ట పరిహారం అందించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశ్యనాయక్, సభ్యులు నాగరాజుగౌడ్, వెంకటేష్, మాలిక్, శంకర్, బాలరాజు, కుర్మయ్య, రాగి నారా యణరెడ్డి, కాశన్న, భగవంతు, ఆనంద్, శశిధర్‌రెడ్డి, మల్లేష్, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

## వెల్టూరులో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన



వెల్టూరులో విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తున్న విస్తీర్ణాధికారి భరత్

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు క్లస్టర్ పరిధిలోని వెల్టూరు గ్రామంలో గురువారం రైతులకు విత్తనశుద్ధిపై మండల విస్తీర్ణాధికారి భరత్‌కుమార్ అవగాహన కల్పించారు. యాసంగిలో సాగు చేసుకున్న వేరుశనగ పంటను పరిశీలించారు. రైతులు యాసంగిలో వేరుశనగ పంట కోసం విత్తనాలు విత్తేముందు విత్తనశుద్ధి చేసుకోవాలని సూచించారు. విత్తనాలు విత్తుకునే సమయంలో కిలో విత్తనానికి గ్రాము కేబుకోనోజోల్ లేదా మూడు గ్రాముల మ్యాన్‌కోజెల్ పొడిని విత్తన శుద్ధి చేసుకుంటే మొదటి దశలోనే నేలనుంచి వ్యాపించే తెగుళ్లను అరికట్టవచ్చని ఆయన సూచించారు. అలాగే ప్రస్తుతం వేరుశనగ పంటకు పొగాకు లద్దె పురుగు ఆశించినట్లు ఆయన పరిశీలనలో వెల్లడైనట్లు తెలిపారు. వాటి నివారణకు నోవాల్యురన్ 200 మి.లీ ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి సాయంత్రం వేళల్లో లద్దెపురుగు మందు పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు పొగాకు లద్దె పురుగు మందును ఉదయం లేదా మధ్యాహ్నం వేళల్లో పిచికారి చేసుకున్నారని అందుకే పురుగు చనిపోవడం లేదని సూచించారు. వేరుశనగ విత్తిన 40 రోజులకు మొదటి పూతదశలో ఎకరానికి 200ల కిలోల జిప్సం వేసుకోవాలని సూచించారు. జిప్సం వాడడం వల్ల ఊడలు మంచిగా దిగి కాయలు గట్టిగా అవుతాయని ఆయన పేర్కొన్నారు. పత్తి రొట్టెలను పొలంలోనే కాల్చడం వల్ల భూమి సారం కార్బనేట్ శాతం తగ్గి దిగుబడి ఆశించినంత రాదన్నారు. విస్తార్ణాధికారితో పాటు రైతులు లక్ష్మయ్య, సత్తయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ...



**ఊర్కొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన పోలే ఆంజనేయులు గత ఐదు రోజుల క్రి తం మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కబడ్డీ మరి యు కరాటే అసోసి యేషన్ జిల్లా చైర్మన , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి ఆంజనేయులు మృతి పట్ల సతాపం వ్యక్తపరుస్తూ రూ.5వేల ఆర్థిక సహయాన్ని సమకూర్చారు. బీఆర్ఎస్ నాయకులు పి.చంద్రకాంత్ గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల జంగయ్య,ప్రదీప్‌గౌడ్, కృష్ణకుమార్, యాదయ్య, కృష్ణయ్య, బొందయ్య, చిన్నయ్య, వెంకటయ్య, వెంకట్‌స్వామి, మల్లేష్, రాజు, బాలరాజు తదితరులు ఉన్నారు.

### సీఎం సహాయనిధి అందజేత..



**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని కంసాన్‌పల్లి తండాకు చెందిన కాట్రావత్ మత్రునాయక్‌కు మంజూరైన సీఎం సహా యనిధి చెక్కును గురువారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్య క్షుడు కొత్త రవింద ర్‌రావు చేతులమీదుగా అందజేశారు. బాధితుడు గతంలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్సపొందాడు. చికిత్స నిమిత్తం అయిన ఖర్చు కింద సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన చెక్కును అందజేశారు. అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవిందర్‌తో పాటు మండల యూత్ అధ్యక్షులు వెల్టూరు బాలరాజు, రవినాయక్‌లు ఉన్నారు.

### సదగోడులో ఆర్థిక సహాయం అందజేత



**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని సదగోడు గ్రామంలో మ హేష్ యాదవ్ అనే యువకుడు అనారో గ్యంతో మృతి చెంద దంతో గురువారం అచ్చంపేట బిజెపి నాయకులు శ్రీకాంత్ భీమా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు మండల ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, సహదేవ్, రవితేజ, అంజి, రామకృష్ణ, మహేష్,శేఖర్ తదితరులు ఉన్నారు.

### నర్సరీ పనుల పరిశీలన

**ఉప్పునుంతల,డిసెంబరు 15 ప్రభాతవార్త :** మండలంలోని దాసర్లపల్లి, మామిళ్లప ల్లి, లక్ష్మాపూర్ గ్రామా లలో గురువారం ఎం పిడిఓ లక్ష్మణ్‌రావు నర్స రీ పనులు పరిశీ లించారు. నర్స రీలో మట్టినింపే పనులను రోడ్డు మార్గంలో తొల గిపోయిన మొక్కల స్థానంలో పాదులు తీయించి మొక్కలు నాటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎంపిడిఓ లక్ష్మణ్‌రావుతో పాటు ఈజిఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, ఈసి రవి, టెక్నికల్ అసిస్టెంట్లు ఉమాప తిచారి, మల్లేష్, సత్యనారాయణ, సర్పంచ్‌లు స్వర్ణలత, కల్పనా పరమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఖాజారత్నం, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.